

# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

జూన్ 5 - 11 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 18 | పేజీలు : 8


ఆంధ్రా యూనివర్సిటీ

## ఆరు పేటెంట్లకు ధరఖాస్తు దాఖలు

వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి ప్రశంసలు





ఆంధ్రా యూనివర్శిటీ సెంటర్ ఫర్ ఇంటె లక్చవల్ ప్రాపర్ట్ రైట్స్ ఇటీవల చెన్నై లోని ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఇండియా కార్యాలయంలో ఆరు పేటెంట్ లకు ధరఖాస్తులు దాఖలు చేసింది . ఇందుకు గాను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని విద్యావేత్తల ప్రశంసలు

వివరాలు 4లో

## ప్లాస్టిక్ రహితంగా హాస్టల్స్ నిర్వహించాలి

-విద్యార్థులకు అవగాహన కల్పించండి - హాస్టల్‌లో ప్రతీ ఫ్లోర్‌లో డస్ట్‌బిన్‌లు ఏర్పాటు
-వర్షపు నీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు
-శాతవాహన హాస్టల్ పనుల ప్రగతిని పరిశీలించిన వీసీ ప్రసాద రెడ్డి




**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం హాస్టల్స్‌ను ప్లాస్టిక్ రహితంగా నిర్వహణ జరపాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సూచించారు. జూన్ 6న ఏయూ శాతవాహన హాస్టల్‌లో జరుగుతున్న మరమ్మతులు, అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ హాస్టల్ లో ప్రతీ అంతస్థులో ప్రత్యేకంగా డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయాలని, విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలను వాటిలోనే వేసే విధంగా

తరువాయి 2లో

## పర్యావరణ హితంగా మానవులు నడుచుకోవాలి

హెచ్‌ఆర్‌డిసి కేంద్రంలో రిఫ్రెషర్ కోర్స్ ప్రారంభించిన రెక్టార్ ఆచార్య కె.సమత

వివరాలు 8లో



## మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెరుగుతున్నాయి

వర్చువల్ సమావేశంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారాం

వివరాలు 7లో



## డిజిటల్ లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

### విద్యార్థుల చేతులమీదుగా ప్రారంభింపజేసిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల గణితశాస్త్ర విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజి టల్ లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్‌ను జూన్ 9న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ప్రారంభించారు. విద్యార్థుల చేతుల మీదుగా వీటిని ప్రారంభించడం విశేషం. విద్యార్థులకు మెరు గైన మౌళిక వసతుల కల్పనలో భాగంగా వీటిని ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణం గా నూతన సాంకేతికతలపై వారికి తర్ఫీదును ఇస్తామన్నారు. ప్రతీ విద్యార్థిని భాగ స్వామిని చేస్తూ మెరుగైన జ్ఞానాన్ని అందించే దిశగా కృషిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సి పాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, వి.విజయలక్ష్మి, టి.శోభశ్రీ పాలక మండలి సభ్యురాలు ఆచార్య ఏ.క్రిష్ణమంజరి పవార్, గణిత శాస్త్ర విభాగాధిపతి జి.నానజి రావు, విభాగ ఆచార్యులు పి.డి.ఎన్ శ్రీనివాస్, అనూరాధ కామేశ్వరి, విశ్రాంత ఆచార్యులు జి.చక్రధర రావు, కె.పి.ఆర్ శాస్త్రి, కె.కె.ఎం శర్మ, జి.వి రవీంద్రనాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన ప్రాంతంలో ఏయూ డిజిటల్ పీజీ కేంద్రం



-ఆన్‌లైన్‌లో మరిన్ని కోర్సులు నిర్వహణ
-జిఇఆర్ పెంపుకు డిజిటల్ సాంకేతికత సహకారం
-వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, జూన్ :** గిరిజన ప్రాంతాలలో ఆంధ్రవిశ్వ విద్యాలయం డిజిటల్ పీజీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. జూన్ 9న ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో టాలెంట్ ఎడ్జ్ ఎడ్యుకేషన్‌వెంచర్స్ సంస్థతో అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఏయూ దూరవిద్య కేంద్రం నుంచి బీకాం, ఎంఏ కోర్సులను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే దిశగా ఈ అవగాహన ఒప్పందం చేసుకున్నారు. అనంతరం వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ త్వరలో బిబిఏ, ఎంబిఏ, ఫుడ్ సైన్స్, ఎన్విరాన్‌మెంటల్‌సైన్స్ కోర్సులను డిజిటల్, ఆన్‌లైన్, బ్లెండెడ్ విధానంలో అందించే దిశగా పనిచేయాలని సూచించారు. ఏయూ ఇంజనీరింగ్ విద్యార్థులకు పలు కోర్సులను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే విధంగా ప్రణాళిక చేయాలని

తరువాయి 2లో

# ప్లాస్టిక్ రహితంగా హాస్టల్స్ నిర్వహించాలి

▶▶ మొదటి పేజీ తరువాయి

చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా వ్యర్థాల సేకరణ సైతం సులభమవుతుందన్నారు. జీవీఎంసీ, జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడం జరిగిందన్నారు. దీనిని వర్సిటీలో సైతం పటిష్టంగా అమలు జరపాలని సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టే విధంగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు. హాస్టల్‌లో జరుగుతున్న మరమ్మత్తులు, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని ప్రత్యక్షంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. హాస్టల్ కారిడార్‌లో ఫ్లోరింగ్‌కు టైల్స్ వేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వీసీ వెంట యూనివర్సిటీ ఇంజనీర్ ఆర్.శంకర రావు, చీఫ్ వార్డెన్ ఆచార్య ఎన్.విజయ మోహన్, ఇంజనీర్స్ రమణ, వీరాస్వామి, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతంలో ఏయూ డిజిటల్ పీజీ కేంద్రం

▶▶ మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోను 70 శతానికి పెంచాలని లక్ష్యంగా నిర్ణయించారని, లక్ష్యాన్ని చేరుకునే దిశగా మౌలికవసతుల పెంపు చేయడం జరుగుతోందన్నారు. నిర్ధారిత లక్ష్యాలను చేరుకోవడానికి డిజిటల్ సాంకేతికత కొంత ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. ఎక్కువ శాతం మంది విద్యార్థులు ఉన్నత విద్యలో అడుగిడటానికి ఆన్‌లైన్ కోర్సులు ఉపయుక్తంగా నిలుస్తున్నాయన్నారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో సమానంగా ఆన్‌లైన్ విద్యను అందించడానికి ఏయూ సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, దూరవిద్య కేంద్రం సంచాలకులు ఆచార్య కె.విశ్వేశ్వర రావు, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమా సుధ, టాలెంట్ ఎడ్జ్ సంస్థ సిఇఓ నీలేష్ ఎం లోయల్కర్, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూ ఇఇటి 2022 ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవి శ్వవిద్యాలయంలో బి.టెక్ ప్లస్ ఎం.టెక్ ద్యూయల్ డిగ్రీ ప్రోగ్రాం చేసేందుకు ధరఖాస్తులు కోరుతున్నారు. ఏయూ ఇఇటి 2022 దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 22వ తేదీవరకు సమయం ఉందని ఏయూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య డి. ఎ. నాయుడు తెలిపారు. రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్ ద్వారా చేసుకోవాలన్నారు. ప్రోసెసింగ్ ఫీజు ఇతరులకు 12 వందల రూపాయలు, ఎస్సీ,ఎస్టి, పిహెచ్‌సి అభ్యర్థులకు వెయ్యి రూపాయలు చెల్లించాలన్నారు. ఇతర వివరాలకు ఏయూ వెబ్‌సైట్‌లో చూడవచ్చన్నారు.

## ఆచార్య ఎన్.విజయమోహన్‌కు అభినందనలు



ఏయూ న్యూస్, జూన్ : ఆంధ్ర విశ్వవిద్యా లయం కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ హాస్టల్స్ చీఫ్ వార్డెన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆచార్య ఎన్. విజయమోహన్‌ను ఏయూ డాక్ట ర్ బీఆర్ అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ లా హాస్టల్ చీఫ్ వార్డెన్ ఆచార్య దాస్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల హాస్టల్స్ మేనేజర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్లకు సరకుల సప్లై టెండర్లు తెరిచిన అధికారులు

### టెండర్ల ప్రక్రియ పరిశీలించిన ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్



ఏయూ న్యూస్, జూన్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం హాస్టళ్లకు కిరాణా, పాల ఉత్పత్తులు, కూరగాయాలు తదితర సామగ్రి సరఫరా చేసేందుకు టెండర్లు ఆహ్వానించారు. ఈ మేరకు జూన్ 6 సాయంత్రం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో అప్పటి వరకూ వచ్చిన టెండర్లు తెరచి, అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల చీఫ్ వార్డెన్ ఆచార్య వై అబ్బులు, తదితరులు పాల్గొన్నారు.




# మేధావులకు పుట్టిల్లు ఏయూ



డాక్టర్ డి. స్వామినాథన్

**ఏయూ న్యూస్, మే – జూన్ :** ఆంధ్రా యూనివర్సిటీ మేధావులను తయారు చేసే పరిశ్రమ వంటిది అని డాక్టర్ డి.స్వామినాథన్ అన్నారు. డాక్టర్ స్వామినాథన్ 1930లో గుంటూరులో జన్మించారు. స్వామినాథన్ ఆంధ్రాయూనివర్సిటీలో సివిల్ ఇంజినీరింగ్ చదివారు. అనంతరం యూకేలో లివర్ పూల్ విశ్వవిద్యాలయం నుండి స్ట్రక్చరల్ ఇంజినీరింగ్‌లో డాక్టరేట్ పొందారు. దేశాభివృద్ధికి ఆయన ప్రతిభ ఎంతో కీలకమైనది గుర్తించిన ప్రభుత్వం ఈయనకు పలు కీలక బాధ్యతలు అప్పగించింది.

యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్(యూజీసీ)లో అదనపు సెక్రటరీగా పనిచేసి, మంచి పేరు తెచ్చుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూటెక్నాలజీ యూనివర్సిటీ (జేఎన్‌టీయు) వైస్ ఛాన్సలర్‌గా పనిచేసి, ఎన్నో విద్యాభివృద్ధి పథకాలు అమలు చేశారు. భారత ప్రభుత్వం ప్రణాళికా సంఘం సభ్యుడిగా పనిచేశారు. ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసిన, 9వ ప్రణాళికా సంఘం స్టీరింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. యూనివర్సిటీ ఇండస్ట్రీ ఇంటరాక్షన్, మరియు, యూనివర్సిటీ ఇండస్ట్రీ, ఆర్ అండ్ డి లేబరేటరీస్ ప్రొఫెషనల్ బోడీస్ అకాడమీకి డాక్టర్ స్వామినాథన్ నమూనాల ద్వారా చేసిన కృషి విశేషమైన గుర్తింపు పొందింది. డాక్టర్ డి. స్వామినాథన్ రీసర్చ్ ఫౌండేషన్ పబ్లిక్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎం.జి.ఎన్.ఐ ఆర్.ఎస్.ఏలో యునెస్కో ఛైర్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. అలాగే యునెస్కో ఇంటర్నేషనల్ కన్సల్టెంట్ గాను, జాతీయ సలహా మండలి(ఎన్‌ఏసీ) సభ్యుడిగా, ఫెలో ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్, ఫెల్లో ఇండియన్ నేషనల్ ఆఫ్ ఇంజినీరింగ్, ఆంధ్ర ప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, చార్టర్డ్ ఇంజినీర్స్, ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సభ్యుడిగాను, ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ సభ్యుడిగా, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూఢిల్లీ సభ్యుడిగాను పలు కీలక పదవుల్లో పనిచేశారు.

డాక్టర్ స్వామినాథన్ పొందిన అవార్డులు 1993లో నేషనల్ యూనిటీ అవార్డు. అత్యుత్తమ సేవలు, విజయాలు, విరాళాలకు గాను ఆలిండియా నేషనల్ యూనిటీ కాన్ఫెరెన్స్, న్యూఢిల్లీలో ఈ అవార్డు ప్రదానం చేశారు.

1993 సెప్టెంబర్‌లో ఆంధ్ర ప్రదేశం అకాడమీ ఆఫ్ సైన్సెస్, హైదరాబాద్ ద్వారా భారత దేశపు ప్రముఖ శాస్త్రవేత్తగా సత్కరించారు.

ప్రణాళికా రంగంలో ఆయన చేసిన విలువైన సేవలకు గాను ఢిల్లీ తెలుగు అకాడమీ వారు ఫెస్టివల్ అవార్డు అందించారు.

ఇంటర్‌నేషనల్ ఫ్రెండ్‌షిప్ సొసైటీ ఆఫ్ ఇండియా న్యూ ఢిల్లీ ద్వారా విజయ రత్న అవార్డు పొందారు. మానవ జీవితాన్ని సుసంపన్నం చేసినందుకు మరియు విశిష్ట కృషికి 1994, ఫిబ్రవరిలో రాజీవ్ గాంధీ ఎక్సలెన్స్ అవార్డు పొందారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ స్టడీస్ న్యూఢిల్లీ 1995లో మానవ సేవా పురస్కార్ అందించింది. అమెరికన్ బయోగ్రాఫికల్ ఇనిస్టిట్యూట్ 2005లో ఇంటర్నేషనల్ డిప్లోమో ఆఫ్ హానర్ ప్రదానం చేసింది.

హైదరాబాద్‌లో జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ ద్వారా పీహెచ్‌డీ(హానోరిస్ కాసా) అందుకున్నారు. 1995 డిసెంబర్ లో జైపూర్‌లో జరిగిన పదవ ఇండియన్ ఇంజినీరింగ్ కాంగ్రెస్ సమయంలో ఏర్పాటు చేసిన గ్లింప్స్ ఆఫ్ ఇంజినీరింగ్ పర్సనాలిటీస్ ప్రోగ్రాంలో ఇంజినీంగ్ వృత్తికి ఆయన చేసిన విశిష్టత, మరియు సహకారానికి గాను ఇనిస్టిట్యూట్ ఇంజినీరింగ్ ఫలకాన్ని ఇచ్చి సత్కరించారు. వ్యక్తిగత ఆహ్వానంపై బయోగ్రాఫికల్ ఎంట్రీ, ఇంటర్‌నేషనల్ బయోగ్రాఫికల్ డిక్షనరీలో చేర్చబడింది. 25వ ఎడిషన్ జనవరి/ఫిబ్రవరి 1997లో ఇంటర్నేషనల్ బయోగ్రాఫికల్ సెంటర్, ఇంగ్లాండ్ ద్వారా ప్రచురణ షెడ్యూల్ చేయబడింది.

ఇంటర్ నేషనల్ బయోగ్రాఫికల్ సెంటర్, కేంబ్రిడ్జి, ఇంగ్లాండ్ ద్వారా 1996–97 సంవత్సరానికి ఇంటర్‌నేషనల్ మ్యాన్ ఆఫ్ ది ఇయర్‌గా నామినేట్ చేయబడింది.

2001లో శ్రీ లంకపల్లి బుల్లయ్య లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. 2005లో ప్రణాళికా రంగంలో చేసిన సేవలకు గాను న్యూ ఢిల్లీ తెలుగు అకాడమీ వారు రాష్ట్రీయ వికాస్ శిరోమణి అవార్డు అందించారు.

2007లో ఇంటర్నేషనల్ బయోగ్రాఫికల్ సెంటర్ కేంబ్రిడ్జి, ఇంగ్లాండు వారు ది లీడింగ్ ఇంజినీర్స్ ఆఫ్ ది వరల్డ్

శ్రీ రామానుజన్ మిషన్ ట్రస్ట్ చెన్నై వారు 2008లో లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు అందజేశారు.

ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్, హైదరాబాద్ వారు 2008 డిసెంబర్‌లో లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు అందజేశారు.

ప్రొఫెసర్ డాక్టర్ డి.స్వామినాథన్ రాసిన మూడు పుస్తకాలు ప్రచురణ అయ్యాయి. 1. కొత్త ప్రపంచ ప్రభుత్వం-నిర్మాణం మరియు రాజ్యాంగం. 2. సామూహిక విధ్వంసం యొక్క ఆయుధాల హోలో కాస్ట్ నుండి మన గ్రహాన్ని రక్షించగలమా. 3. యూనిఫైడ్ గ్లోబల్, ఎజెండా మరియు ప్రపంచ ప్రభుత్వం భూమిని రక్షించడానికి 4. ది రైజ్‌ఆఫ్ ట్రైబల్ ఏన్ ఆటో బయోగ్రఫీ, 5. ఇండియన్ డెమొక్రసీ అండ్ ది కామన్ మేన్ అనే పుస్తకాలు రాశారు. ఇవి దేశవ్యాప్తంగా మంచి ఆదరణ పొందాయి. ఈయన పలు ప్రసంగాలు కూడా చేశారు. డాక్టర్ స్వామినాథన్ ఎంపిక చేసిన ప్రసంగంలో భాగంగా సామాజిక సాంస్కృతిక అభివృద్ధి నుండి ఉన్నత విద్య సాంకేతిక విద్య, పరావరణం, సైన్స్, మరియు ఇంజినీరింగ్, సాంకేతిక వంటి ఆర్థికాభివృద్ధి సాధనాల వరకూ విస్తృత శ్రేణిని, కవర్ చేసే విధంగా ప్రసంగించేవారు. ది టేల్ ఆఫ్ త్రి నేషన్స్ : రికన్సిలియేషన్ స్క్రిప్టింగ్ ఆఫ్ హిస్టరీ పేపర్ బ్యాక్ రచించగా అమెజాన్ ద్వారా అందుబాటులోకి తెచ్చారు.

ఇవి కాక 1. గ్లోబల్ ఆందోళన మరియు ప్రతిస్పందన, 2 భారత దేశంలోని రెండు రాష్ట్రాల కథ, 3. ప్రపంచాన్ని రక్షించడానికి ఒక నిరోధకం అనే మూడు పుస్తకాలు ప్రచురణలో ఉన్నట్లు స్వామినాథన్ పేర్కొన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదవడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. నేను ఇంత ప్రతిభ సాధించానంటే అందుకు కారణం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదవడమే. ఇక్కడ చదివిన వారు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో ఉన్నారు. పూర్వ విద్యార్థుల అసోసియేషన్‌తో వర్సిటీ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. అదే విధంగా వర్సిటీ ఆహ్వానిస్తే గెస్ట్ ఫ్యాకల్టీగా వచ్చి విద్యార్థులకు బోధన చేసేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాని తెలిపారు.

## ఉచిత నైపుణ్య శిక్షణ కోర్సులకు దరఖాస్తు ఆహ్వానం

విశాఖఎడ్యుకేషన్, జూన్9(ప్రభన్యూస్): స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ అనుబంధంగా ఆరిలోవలోని స్కిల్ ట్రైనింగ్ సెంటర్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కోర్సు కో ఆర్డినేటర్ బి. వంశీకృష్ణ ఆంధ్రవిశ్వవిద్యాలయంలో తెలిపారు. శిక్షణా కేంద్రం లో 18 నుంచి 26 ఏళ్ల లోపు యువకులు ఫైర్ అండ్ సేఫ్టీ, వెల్డింగ్, ప్లంబింగ్, పైప్ ఫిట్టర్ కోర్సుల్లో ఉచిత నైపుణ్య శిక్షణ ఇస్తున్నారని పది నుంచి డిగ్రీ ఐటిఐ చదివిన వారు ఈ నెల 11 వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి సమాచారం కోసం 9493450701 నంబర్‌కు ఫోను చేసి సంప్రదించవచ్చన్నారు.



# ఈ వారం డాక్టరేట్లు

## ఆంగ్ల విభాగంలో కె.పల్లవికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే–జూన్** : ఆంధ్రవిశ్వ విద్యాలయం ఆంగ్ల విభాగంలో పరిశోధన చేసిన కె. పల్లవికి పిహెచ్‌డి అవార్డు వచ్చింది. ప్రొఫెసర్ వై సోమలత పర్యవేక్షణలో మైండ్ స్టైల్ అండ్ మెటఫర్, ఏ స్టడీ ఆఫ్ ఇమోటివ్ లాంగ్వేజ్ ఇన్ లాసా జేనీవాస్ న్యూరో నావెల్స్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఈమెకు డాక్టరేట్ లభించింది. మానసికంగా, శారీరకంగా సున్నితంగా ఉండే వ్యక్తుల భావాలను నూతన టెక్నాలజీ ద్వారా ఏ విధంగా అర్థం చేసుకోవాలో ఈ పరిశోధనలో విశధీకరించారు. ఈ మేరకు వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో పీహెచ్‌డీ అవార్డు ప్రదానం చేసి పల్లవిని అభినందించారు.

## ఫిలాసఫీ విభాగంలో వై దేవదానంనకు డాక్టరేట్




**ఏయూ న్యూస్,జూన్** : ఆంధ్రవిశ్వ విద్యాలయం ఫిలాసఫీ విభాగానికి చెందిన వై దేవదానంనకు పీహెచ్‌డీ అవార్డు లభించింది. ఆచార్య వి. రవిబాబు పర్యవేక్షణలో ఫిలాసఫీ ఆఫ్ ఎడ్యుకేషనల్ సిస్టం ఆన్ ఇండియన్ పరెస్పెక్టివ్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను దేవదానంనకు ఈ పీహెచ్‌డీ లభించింది. ఈ మేరకు ఆచర్య పీవీజీడీ ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో డాక్టరేట్ పట్టాను అందజేసి అభినందించారు.

## ఆంగ్ల విభాగంలో వి. సత్యఫణికుమారికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూన్** : ఆంధ్రవిశ్వ విద్యాలయం ఆంగ్ల విభాగంలో పరిశోధక విద్యార్థి ఎ. సత్యఫణికుమారికి డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ వై.సోమలత పర్యవేక్షణలో సైకో ఫిలాసఫికల్ పర్షెప్షన్స్ ఇన్ ద సెలెక్ట్ నావెల్స్ ఆఫ్ ఐరిస్ మర్డోక్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఈమెకు డాక్టరేట్ లభించింది. ప్రస్తుత సమాజంలో మానసిక ధోరణులు ఎలా తప్పుదో పడుతున్నాయో అలాంటి వారికి నైతిక విలువలు ఎంత అవసరమో అనే అంశంపై ఆమె పరిశోధన చేసి, డాక్టరేట్ పొందారు. ఈ మేరకు వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో ఆమెకు డాక్టరేట్ ప్రొసీడింగ&్స అందజేశారు.

## ఇ.సి.ఇ విభాగంలో జగన్ మోహనరావుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూన్** : ఆంధ్ర విశ్వ విద్యాలయం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్ భాగంలో పరిశోధక విద్యార్థి పి. జగన్‌మోహన్‌రావుకు ఏయూ డాక్టరేట్ లభించిం ది. విభాగ ఆచార్యుడు పి.రాజేష్‌కుమార్ పర్యవేక్షణలో ఆర్.సి.ఎస్. బేస్ క్లాసిఫికేషన్ ఆఫ్ రాడార్ టార్గెట్ యూజింగ్ మెషిన్ లెర్నింగ్ అండ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ అనే అంశంపై జగన్‌మోహన్‌రావు చేసిన పరిశోధనకు గాను ఆయనకు ఈ డాక్టరేట్ లభించింది. ఈ మేరకు వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో జగన్‌మోహనరావు నాయుడుకు డాక్టరేట్ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు.

## న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగంలో మోహనరావు నాయుడుకు డాక్టరేట్




**ఏయూ న్యూస్, జూన్** : ఆంధ్రవిశ్వ విద్యాలయం న్యూక్లియర్ ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్‌లో పరిశోధక విద్యార్థి టి.మోహనరావు నాయుడుకు పీహెచ్‌డీ లభించింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.వెంకట లక్ష్మీ నారాయణ పర్యవేక్షణలో స్ట్రక్చర్ మాగ్నటిక్ అండ్ థర్మల్ ప్రాపర్టీస్ ఆఫ్ మెటల్ అక్సైడ్ నానో పిర్టికల్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు ఈయనకు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మోహనరావు నాయుడుకు ప్రొసీడింగ్స్ అందజేసి అభినందనలు తెలిపారు.

## అప్లైడ్ మేథమెటిక్స్ విభాగంలో సంతోష్‌కుమార్ ముషినాన డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూన్** : ఆంధ్రవిశ్వ విద్యాలయం అప్లైడ్ మేథమెటిక్స్ విభాగంలో పరిశోధక విద్యార్థి సంతోష్ కుమార్ ముషినానకు డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యుడు ప్రొఫెసర్ వి.వి. బసవకుమార్ పర్యవేక్షణలో ఇటరేటివ్ మెథడ్స్ ఫర్ నాన్ స్క్వేర్ లినీయర్ సిస్టమ్ అండ్ పార్టి స్నండ్ లివీయర్ సిస్టమ్స్ అంశంపై జరిపిన పరిశోధనకు గాను సంతోష్ కుమార్‌కు డాక్టరేట్ అభించదిం. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పీ.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో డాక్టరేట్ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందనలు తెలిపారు.

## కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టవమ్ ఇంజినీరింగ్ విభాగంలో షేక్ ఖాదర్ అహ్మద్ మనోజ్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూన్** : ఆంధ్ర విశ్వ విద్యాలయం కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్ ఇంజినీరింగ్ విభాగంలో పరిశోధక విద్యార్థి షేక్ ఖాదర్ అహ్మద్ మనోజ్‌కు డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ డి. లలిత భాస్కరి పర్యవేక్షణలో ఏన్ ఇంటిగ్రెటెడ్ మోడల్ అప్రోచ్ ఫర్ ఎన్‌హేన్సింగ్ డాటా ప్రైవసీ అండ్ సెక్యూరిటీ థ్రూ ప్రపోజ్డ్ డాటా లింక్ బ్రిడ్జి(డి.ఎల బి) ఆల్గోరిథమ్ ఇన్ క్లౌడ్ ఎన్విరాన్‌మెంట్ అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అహ్మద్ మనోజ్‌కు డాక్టరేట్ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు.

## కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగంలో హేమలతకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూన్** : ఆంధ్రవిశ్వ విద్యాలయం కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగంలో పరిశోధక విద్యార్థి హేమలతకు డాక్టరేట్ ప్రదానం చేసింది. ప్రొఫెసర్ ఉమాదేవి పర్యవేక్షణలో మహిళా సాధికారతలో నైపుణ్య అభివృద్ధి కేంద్రాల పాత్ర అనే అశంపై చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, హేమలతకు డాక్టరేట్ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందనలు తెలిపారు.

## కామర్స్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగంలో ఉదయభాస్కర్ గణేష్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూన్** : ఆంధ్రవిశ్వ విద్యాలయం కామర్స్ మేనేజ్ మెంట్ స్టడీస్ విబాగంలో బి ఉదయభాస్కర్ గణేష్‌కు పిహెచ్‌డి అవార్డు వచ్చింది. ఈయన ఆచార్య మోహన్ వెంకటరామ్ పర్యవేక్షణలో ఏ స్టడీ ఆన్ పోలసీ హెూల్డర్స్ ఏటిట్యూడ్ అండ్ పెరెసెప్షన్ ఆన్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్స్ ఎండ్ సర్వీసెస్ ఇన్ నార్త్ కోస్టల్ డిస్ట్రిక్ట్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విత్ రిఫరెన్స్ టు ఎల్.ఐ.సి ఆఫ్ ఇండియా అనే అంశంపై చేసినపరిశోధనకు గాను ఈయనకు పీహెచ్‌డీ లభించింది. ఈ మేరకు ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి గణేష్‌కు పిహెచ్‌డి అవార్డు ప్రొసీడింగ్ అందజేసి, అభినందించారు.




# నాడు నేడుతో హాస్టళ్లకు మహర్దశ







**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శాతవాహన హాస్టల్ ఎంతో చరిత్ర కలిగి ఉంది. ఈ హాస్టల్‌లో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది సివిల్ సర్వీస్, ఐపీఎస్, గ్రూపు-1, ప్రముఖ వ్యాపార వేత్తలుగాను, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు గాను, ప్రజా ప్రతినిధులుగాను ఉన్నత స్థాయిలో ఉన్నారు. ఈ శాత వాహన హాస్టల్‌లో చదివిన విద్యార్థులు ఇప్పటికీ వచ్చి తాము చదువుకున్న యూని వర్సిటీని, నివసించిన హాస్టల్ గదులను చూసి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న సంఘటనలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ వసతి గృహం శిథిలమై, నివాసానికి ఇబ్బంది కరంగా మారింది. దీంతో పూర్వ విద్యార్థులతో పాటు, ప్రస్తుతం ఉంటున్న విద్యా ర్థులు కూడా హాస్టల్ మరమ్మతులు చేయాలని వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి విజ్ఞప్తి చేశారు. దీంతో ఏయూ వీసీ తక్షణమే హాస్టళ్లను సందర్శించారు.

## హాస్టళ్ల పరిస్థితి ఇదీ.....

పైకప్పు (శ్లాబు) పెచ్చులూడిపోయి, ఏ క్షణంలో ఎవరిపైన పడుతుందో అన్న భయాందోళనలో విద్యార్థులు ఉన్నారు. స్తంభాలు పగిలిపోయి, లోపలి స్టీల్ రాడ్‌లు బయటకు కనిపించి ఏ క్షణంలో కూలిపోతాయో తెలియని పరిస్థితిలో ఉన్నాయి. మరుగుదొడ్ల విషయం చెప్పనవసరం లేదు. అక్కడ అన్నీ పగిలిపోయి, నిత్యం నీరు లీకవుతూ దుర్వాసన వెదజల్లుతున్నాయి. విద్యార్థులు ఉండే గదులు కిటికీల ఊచలు ఊడిపోయి, తలుపులు విరిగిపోయి, రక్షణలేకుండా దర్శనమిస్తున్నాయి. దీంతో వెంటనే యూనివర్సిటీ ఇంజినీర్లతో సమావేశమై హాస్టల్ మరమ్మతులకు అంచనాలు వేయించారు.

## నాడు నేడు స్ఫూర్తితో మరమ్మతులు.....

ఇటువంటి పరిస్థితుల్లో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా సంస్థలకు కార్పొరేట్ సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో నాడు - నేడు పథకం ప్రారంభించారు. ఈ పథకంతో రాష్ట్రంలోని పాఠశాలలు సర్వాంగ సుందరంగా రూపు దిద్దుకున్నాయి. దీంతో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి. డి. ప్రసాదరెడ్డి నాడు-నేడు పథకం స్ఫూర్తితో హాస్టళ్లకు మరమ్మతులు చేసేందుకు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో 500 మంది విద్యార్థులకు వసతి సామర్థ్యం కలిగిన శాతవాహన హాస్టల్‌కు మరమ్మతులు చేసేందుకు శ్రీకారం చుట్టారు. రు.1.20కోట్లతో శిథిలావస్తకు చేరుకున్న భవనాలు ఆధునికీకరించి, పూర్తి స్థాయిలో విద్యార్థులకు ఉపయోగ పడే విధంగా పనులు నిర్వహించారు. ఈ మరమ్మతులు చేయడం వలన రూ.35 కోట్లు విలువ చేసే భవనం విద్యార్థులకు అందుబాటులోకి రానుంది. అలాగే నేడు ఈ వసతి గృహంలో మౌలిక సదుపాయాలు కూడా మెరుగుపడ్డాయి. అత్యాధునిక మరుగుదొడ్లు, టైల్స్, విద్యుత్ వైరింగ్ ఏర్పాటు చేశారు. ఈ ఏడాది జులై నాటికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు వస్తామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తెలిపారు.

## విద్యార్థుల ఆనందం...

నాడు - నేడు పనుల్లో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి శాతవాహన హాస్టల్ మరమ్మతులు చేయించి, కార్పొరేట్ స్థాయిలో ఆధునీకరణ పనులు చేయడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.















































## శాతవాహనలో 500 మంది విద్యార్థులకు పూర్తి స్థాయి వసతి



ఏయూ చీఫ్ ఇంజినీర్ శంకరరావు మాట్లాడుతూ శాతవాహన వసతి గృహం పూర్తిగా శిథిలావస్థలోకి చేరిందని, విద్యార్థులు వినతి మేరకు ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఈ వసతి గృహాన్ని పరిశీలించి శిథిలావస్థకు చేరుకున్న శాతవాహన హాస్టల్‌ను మరమ్మతులు చేయడానికి వెంటనే అంచనా వ్యయం తయారు చేయాలని సూచించారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏయూ ఇంజినీరింగ్ అధికారులు 6 బ్లాకులు పరిశీలించామన్నారు. ఈ భవనం భీవమ్‌లు, పైకప్పు, సైడ్ వాల్స్, మరుగుదొడ్లు, కిటికీలు, డోర్‌లు, వసతి గదులు, ఫ్లోరింగ్ మరమ్మతులు చేసేందుకు అంచానాలు తయారు చేసి వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి అందజేశామన్నారు. వెంటనే వీసీ పనులు ప్రారంభించేందుకు అనుమతి ఇచ్చారు. ఈ మేరకు 20-2-2022 నుండి పనులు ప్రారంభించామని, భవనం ఆధునీకరించి, మొత్తం అందుబాటులోకి తెచ్చామన్నారు. వారం రోజుల్లో విద్యార్థులకు శాతవాహన హాస్టల్ గదులను విద్యార్థులకు అందుబాటులోకి వస్తుందని చీఫ్ ఇంజినీర్ శంకరరావు తెలిపారు.

# ఆంధ్రాయూనివర్శిటీ ఆరు పేటెంట్లకు ధరఖాస్తు దాఖలు

## వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి ప్రశంసలు




**ఏయూ న్యూస్ (జూన్) :** ఆంధ్రా యూనివర్శిటీ సెంటర్ ఫర్ ఇంటెలక్చువల్ ప్రాపర్ట్ రైట్స్ ఇటీవల చెన్నై లోని ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఇండియా కార్యాలయంలో ఆరు పేటెంట్ లకు ధరఖాస్తులు దాఖలు చేసింది . ఫార్మాస్యూటికల్ సమ్మేళనం ఇది పొట్టలో పుండ్లు, గ్యాస్ట్రిక్ అర్సర్లలో చికిత్స ఉపయోగించవచ్చు. వరదలను ముందుగానే గుర్తించడం రెస్క్యూ ఆపరేషన్లు కోసం విశ్వవిద్యాలయం పరిశోధకులు ఒక బహుళ పంక్షనల్ స్మార్ట్ పోల్ ను అభివృద్ధి చేశారు. ఈ తక్కువ ధర స్వీయసమర్థత పోర్టబుల్ ఫ్లడ్ పోల్ ప్రారంభించబడిన పరికరాల ఆధారంగా వర దలపై డేటా ను సేకరిస్తుంది. స్మార్ట్ సెన్సార్లు నీటి మట్టం నదీ ప్రవాహం రా ఇన్ఫాల్ మొదలైన వాటికి సంబంధించిన సమాచారాన్ని క్రమ వ్యవస్థలో సమర్థవంతంగా సకాలంలో రిస్క్యూ ఆపరేషన్ల కోసం స్పెషియల్ కోఆర్ డినేట్లతో ఆపరేషన్ ఎంటర్కి పంపుతాయి. వీటి గురించి ఎప్పటికప్పుడు సమాచారం ఆధారంగా వరదలు రెస్క్యూ జట్లు పేర్కొన్న బౌగోళిక స్థానాల్లో త్వరిత చర్యలు తీసుకోగలవు, ప్లాంట్ రెడ్ రొయ్యలో సియు రివర్ వైబ్రో అంటువ్యాధులు అధ్యయనం చేయగలిగిన ఒక బయోఏక్టివ్ సమ్మేళనం ఏయూ కాలేజ్ ఆఫ్ ఫార్మాసిటికల్ సైన్సెస్ నుంచి పరిశోధకులు ఒక పివిఎ బేస్డ్ హైడ్రోజన్ సెన్సార్ అభివృద్ధి చేసారు. ఒత్తిడి కూర్పు ఆరు సాంకేతికతలో ఒకటి సెన్సార్ను కలిగి ఉంటుంది. ఆంధ్రాయూని వర్శిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ టిఓఐ అభివృద్ధి చెందుతున్న అన్ని సాంకేతిక రంగాలకు బహుళ విభాగ పరిశోధనలు విభాగ పరిశోధనలు ఆవిష్కరణలు అవసరమని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ కోసం స్టేట్ నోడల్ ఏజన్సీ కేంద్రాన్ని నియమించిందన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు పూర్తి ఐపి సామర్థ్యాన్ని వెలికితీసేందుకు అనుకూలమైన సంపూర్ణ పర్యా వరణ వ్యస్థను రూపొందించడమే కాక కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యం అని వీసీ ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ మాట్లాడుతూ కేంద్రం సున్నితత్వం కలిగించే పనిని చేపట్టిందని విద్యార్థులు రీసెర్చ్ చైర్స్ ఐపిఆర్‌కి సంబంధించి అవగాహనను కల్పించారన్నారు. జాతీయ విద్యా విధానం 2020లో పార్శ్వ విభిన్న ఆలోచనలవైపు వారిని ప్రోత్సహించడం జరిగింది. ఇంజనీరింగ్ స్టూడెంట్స్ లోని కొన్ని బ్రాంచులు ఐపిఆర్ తప్పనిసరి క్రెడిట్ చేబడిందన్నారు. వర్సిటీకి చెందిన మెంటరింగ్ ఫైనాన్షియల్ సపోర్టుతో పాటు ఐపీ అప్లికేషన్ ఫైల్ యడానికి అయ్యే ఖర్చును ఆంధ్రా యూనివర్శిటి భరిస్తుందని పేర్కొన్నారు. అధ్యాపకులు వెంచర్‌ను ప్రారంభించడానికి రెండు నుంచి మూడు సంవత్సరాలు వరకు ఉంటుం ది. ఒక ఇన్వెంటర్ ఫైలింగ్ ఐపి అప్లికేషన్కు పది వేలు ప్రోత్సహకం ఇవ్వబడుతుంది. అనువర్తిత శాస్త్రాలు ఇంజనీరింగ్ ఐపి విద్యలో పరిశోధకులకు ఫైలింగ్ ఐపి తప్పనిసరి . అవగాహన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు.

# సమాజంతో అనుసంధానం అవసరం

## ప్రేమసమాజంను సందర్శించిన ఏయూ విద్యార్థులు



**ఏయూ న్యూస్ (జూన్)** :ఆంధ్రవిశ్వవిద్యాలయం సోషల్‌వర్క్ విభాగం విద్యార్థులు ప్రేమసమాజాన్ని సందర్శించారు. కోర్సులో భాగంగా ప్రతీ సంవత్సరం విద్యార్థులను సమాజంతో అనుసంధానం చేసే విధంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తారు. దీనిలో భాగంగా సామాజిక సంస్థలు, వాటి లక్ష్యాలు, పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి వీటిని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రేమసమాజంలో వృద్ధులు, నిరాశ్రయులు, మహిళలకు ఆశ్రయం కల్పిస్తున్న విధానం, వారికి అందుతున్న సేవలు, వారి భావాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అదే విధంగా సంస్థ పనితీరు, విధివిధానాలు, లక్ష్యాలు తెలుసుకున్నారు. ఇటువంటి కార్యక్రమాలలో భాగం కావడం వలన సేవా సంస్థలను నిర్వహించే విధానం, సామాజిక అవసరాలు, అవగాహన కలుగుతాయని విభాగాధిపతి ఆచార్య ఎస్.హరనాథ్ తెలిపారు. విద్యార్థులను విభాగ ఆచార్యులు టి.శోభశ్రీ అభినందించారు.




# జ్ఞానమే భవిష్యత్ తరాలకు మనం అందించే సంపద

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్ (జూన్) :** జ్ఞానమే భవిష్యత్ తరాలకు మనం అందించే సంపదని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. జూన్ 6న తన కార్యాల యంలో ఏయూ ఆంగ్ల మాధ్యమం పాఠశాల విద్యార్థులను ఆయన అభినందించారు. పదవ తరగతి పరీక్షల్లో 82 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం పట్ల అభినందించారు. ఉన్నత ఆశయాలతో ప్రతిభే కొలమానంగా యువత రాణించాలన్నారు. పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు మోహన సాయి, జి.రేష్మ, డి.లక్ష్మీ హరిణిలను అభినందించారు. కార్యక్రమలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.చంద్రకళ, అకడమిక్ కోఆర్డినేటర్ ఓ.పార్వతి పాల్గొన్నారు.

# పర్యావరణ క్షీణతకు మానవ చర్యలే కారణం



**ఏయూ న్యూస్ (జూన్) :** పర్యావరణ క్షీణత చెందడానికి మానవుని చర్యలే కారణమని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం హ్యూమన్ జెనిటిక్స్ విభాగంలో ఏయూ, ఏషియన్ మెరైన్ కన్జర్వేషన్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచ పర్యావరణ, ప్రపంచ సముద్ర దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసం గించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచర్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ సహజ వనరులను విచక్షణా రహితంగా వినియోగించడం జరుగుతోం దన్నారు. వీటికి ప్రత్యామ్నాయాలను అణ్వేషించడం ఎంతో అవసరమ న్నారు. నదులు కలుషితం కావడం, కనుమరుగు కావడం కూడా చూస్తున్నామన్నారు.

సముద్రాలలో చమురు తెట్లు ఏర్పడటం వలన వేలాది జీవజాలాలు దెబ్బతింటున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణను ప్రధమ బాధ్యతగా స్వీకరించడం ఎంతో అవసరమన్నారు. ప్రకృతి అనేక వనరులను మనకు ఇస్తోందని, వీటిని మనం దుర్వినియోగం చేయడం, నాశనం చేయడం పరిపాటిగా మారిందన్నారు. భవిష్యత్తులో పర్యావరణ నిర్వహణ, పరిరక్షణ రంగాలలో నిపుణులను తీర్చిదిద్దే దిశగా ఎంబిఏ, ఎమ్మెస్సీ కోర్సులను సైతం నిర్వహిస్తామన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఏయూ ముందడుగు వేస్తూ పర్యావరణ ఇంజనీరింగ్‌లో కోర్సులను సైతం ప్రారంభించిందన్నారు. పర్యావరణ సంబంధ సమస్య లకు పరిష్కారాలు చూపే దిశగా పరిశోధనలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఆసియన్ మెరైన్ కన్జర్వేషన్ అసోసియేషన్ వ్యవస్థాపకు లు డాక్టర్ అనుపమ్ గోష్, అద్యక్షులు ఆచార్య పి.అప్పారావు, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ జి.మణి కుమార్ ప్రసంగించారు.

# స్టేటస్టిక్స్ తరగతులు పరిశీలించిన వీసీ



కార్యక్రమం అనంతరం వీసీ అప్లయిడ్ మేథమేటిక్స్ విభాగాన్ని సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. మెదటి సెమిష్టర్ పరీక్షలు ఎలా రాసారు, తరగతులు బాగా జరుగుతున్నాయా అనే అంశాలు అడిగి తెలుసుకున్నారు. స్టాటస్టిక్స్ విభాగంలో నూతనంగా నిర్మిస్తున్న టాయిలెట్స్, విద్యార్థినులు వెయిటింగ్ హాల్‌లు పరిశీలిం చారు. పనుల ప్రగతిని ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. పలు సూచనలు చేశారు.సూచించారు. అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ విధానాన్ని ప్రోత్సహిస్తూ ప్రముఖ

## మహిళా క్రికెట్ జట్టు మేనేజర్లతో సమావేశం



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆధ్వర్యంలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్ క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 12 నుంచి 16 వరకు జరగనుంది ఈ సందర్భంగా జూన్ 11న ఏయు ప్లాటినం జూబ్లీ గెస్ట్ హౌస్ భవనంలో వ్యాయామ విద్య విభాగం డైరెక్టర్ ఇన్ స్పోర్ట్స్ సైన్సెస్ ప్రొఫెసర్ ఎం విజయమోహన్ అధ్యక్షతన వివిధ యూనివర్సిటీ నుంచి వచ్చిన జట్టు మేనేజర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య విజయమోహన్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన 9 గంటలకు కు ప్రారంభోత్సవ ఈ కార్యక్రమానికి వివిధ యూనివర్సిటీల నుంచి వచ్చిన క్రీడాకారులు జట్టు మేనేజర్ హాజరు కావాలని కోరారు. మొదటి మ్యాచ్ అన్నా యూనివర్సిటీ ఎస్కే యూనివర్సిటీ తో మ్యాచ్ జరుగుతుందని

ఏయూ క్రీడామైదానంలో ఫస్ట్ మ్యాచ్ ఏయూ వీసీ ప్రొఫెసర్ ప్రసాద్ రెడ్డి గారు ప్రారంభిస్తారని అలాగే రిజిస్టర్ ఆచార్య వి. కృష్ణ మోహన్, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య ఎన్. విజయమోహన్, విభాగం హెడ్ డాక్టర్. ఎ.పల్లవి పాల్గొంటారని తెలిపారు. మొదటి రెండు రోజులు ఆడే క్రికెట్ జట్లు 25 ఓవర్లు ఆడాలని తెలిపారు. ఆ తర్వాత క్వార్టర్ ఫైనల్స్ 40 ఓవర్లు ఆడాలని తెలిపారు. టీమ్ ఐడెంటిటీ కార్డులు టీం పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. క్రీడాకారులకు భోజన సౌకర్యం కల్పించామని 100 రూపాయలతో ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం రాత్రి భోజనం ఏర్పాటు చేశామన్నారు క్రీడాకారులు వినియోగించు కోవాలని సూచించారు ఆంధ్ర మెడికల్ కాలేజీ లోనూ, ఏయూ క్రీడామైదానంలో ఈ మ్యాచ్లు జరుగుతున్నాయని, ప్రతిరోజు నాలుగు మ్యాచ్లలో జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య విభాగం హెడ్ డాక్టర్ ఏ పల్లవి ఏయూ ఎడ్యుకేషన్ విభాగం హెడ్ డాక్టర్ షారోన్ రాజు, డాక్టర్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు కృషి చేయాలి







### వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి

**ఏయూ న్యూస్, జూన్ :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎంపీఇడీ ప్రథమ సంవత్సరం విద్యార్థులు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం జూన్ 5న నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ప్లాస్టిక్ రహిత కాంపస్గా తీర్చి దిద్దాలని సూచించారన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు అందరూ ప్లాస్టిక్ వినియోగించరాదని, అలాగే విద్యార్థులు క్యాంపస్ రహదారి పక్కన పరిశుభ్రతతో పాటు, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ నెల 12 నుండి 16 వరకూ జరగనున్న సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ మహిళల పోటీలు జరగనున్న సందర్భంగా విద్యార్థులు క్రీడా మైదానం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని హాకీ కోచ్ డాక్టర్ సీహెచ్ సత్యనారాయణ పర్యవేక్షించారు.





## మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెరుగుతున్నాయి : కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్







**ఏయూ న్యూస్, జూన్ :** ఆజాద్కా అమృతోత్సవంలో భాగంగా ఈ నెల 10న ఏయూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ లో ఉన్న డాక్టర్ వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో దీపం సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఎ. మల్లికార్జున ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో సదస్సును ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా 75 నగరాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బెంగుళూరు జెఎన్ టాటా ఆడిటోరియంలో ఐఐఎస్సి నుంచి వర్చ్యువల్ విధానంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ మార్కెట్ ద్వారా సంపద సృష్టి అంశంపై ప్రసంగించారు. దేశంలో క్యాపిటల్ మార్కెట్ ద్వారా గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. దేశంలో కొంత కాలంగా పెట్టుబడులు సంస్కృతి బాగా పెరుగుతుందన్నారు. మ్యూచువల్ ఫండ్స్లో కూడా పెట్టుబడులు ఆకర్షణీయమైన స్థాయిలో పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఏ కంపెనీలో పెట్టుబడులు పెట్టాలన్న విషయంలో ప్రజలు తగిన అవగాహన పెంచుకుంటున్నారన్నారు. యువతరం కూడా



పెట్టుబడులపై ఆసక్తి పెంచుకుంటున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వ రంగ పరిశ్రమలు వచ్చాయని, ఇవి లక్షలాదిమందికి ఉపాధి కల్పించేవన్నారు. వీటి పనితీరు బాగుండక పోతే ఉద్యోగులు జీవనోపాధి కోల్పోతారని మంత్రి తెలిపారు. ప్రపంచ దేశాలతో పోటీ ద్రుష్ట్యా ప్రైవేటీ కరణ ద్వారానే పోటీ తత్వం పెరిగేలా చూస్తున్నామన్నారు. విశాఖలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ ప్రజలు పొదుపు ద్వారా పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. పెట్టుబడులపై మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

అనంతరం వెబ్కాస్ట్ ద్వారా ప్రశంసంగించారు. దేశ వ్యాప్తంగా వెబ్కాస్ట్ 75 నగరాలు నుంచి జిల్లా అధికార్లు, ఆచార్యులు పారిశ్రామిక వేత్తలు, ఎస్బిఐ అధికార్లు పాల్గొనగా ఏయూ రి జిస్ట్రార్, డిపార్ట్ మెంట్ ఆఫ్ కామర్స్ మేనేజ్ మెంట్ స్టడీస్ ఆచార్య వి. క్రిష్ణమోహన్ రిటైల్ ఇన్వెస్టర్ వెల్త్ క్రియేషన్ పై వివరించారు. ఎస్ఎస్ఇ కె. శషాంక్ రెడ్డి కేప్టల్ మార్కెట్లో సురక్షితం పెట్టుబడులు పెట్టడం పై ప్రసంగించారు. జిఎం డిఐసి రామలింగేశ్వర రాజు స్టార్టప్ పాత్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పై వివరించార్లు. సిడిఎస్ఎల్ ప్రసాద్ ఆర్థిక అక్షరాశ్యత ఆర్థిక శ్రేయస్సు కోసం ఒక రహాదారి అనే అంశం ను వివరించారు. హెచ్డిఎఫ్సి చీఫ్ మేనేజర్ వెంకట చలాం ప్రశంగంలో వెల్త్ క్రియేషన్ త్రో ఈక్విటి పై సుదీర్ఘ ప్రసంగం చేసారు. నోడల్ ఆఫీసర్ డీన్ స్టూడెంట్ ఎఫైర్స్ ఆచార్య ఎన్. విజయమోహన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 12 నుండి ఇంటర్ యూనివర్సిటీ మహిళల క్రికెట్ టోర్నమెంట్

**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్ర యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ విశాఖపట్నం ఆధ్వర్యంలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళల క్రికెట్ టోర్నమెంట్ జూన్ 12 నుంచి 16 వరకు నిర్వహించనున్నట్లు ఏయూ వ్యాయామ విద్య విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్. విజయ మోహన్ తెలిపారు. ఏయూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ విభాగం లో జూన్ 9 సాయంత్రం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆచార్య ఎన్. విజయ మోహన్ మాట్లాడుతూ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ న్యూ ఢిల్లీ ఆదేశాల మేరకు ఆంధ్ర యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలను సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్ క్రికెట్ టోర్నమెంట్ 2021 - 22గా నిర్ణయించామన్నారు.




ఈ పోటీలను ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పీవీజీడి ప్రసాద్ రెడ్డి ఈ నెల 12న ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభిస్తారన్నారు. 16 యూనివర్సిటీల నుంచి ఈ పోటీల్లో క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు అలాగే ఆంధ్రా యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య కె సమత రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణ మోహన్, తదితర యూనివర్సిటీ అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం ఏ యు వ్యాయామ విద్య విభాగం హెడ్ డాక్టర్ ఏ పల్లవి మాట్లాడుతూ ఈ మ్యాచ్‌లు, రెండు ప్రాంతాల్లో జరుగుతాయన్నారు. ఏ పూల్ ఆంధ్ర యూనివర్సిటీ వ్యాయామ విద్యా విభాగం గ్రౌండ్‌లోనూ, బిపూల్ ఆంధ్ర మెడికల్ కాలేజ్ క్రీడా మైదానంలోనూ జరుగుతాయని తెలిపారు. ప్రతిరోజు నాలుగు మ్యాచ్ లు నిర్వహిస్తామని, 15న సెమి ఫైనల్స్, 16న ఏయూ క్రీడా మైదానంలో ఫైనల్స్ జరుగుతాయని తెలిపారు. మొదటి నాలుగు స్థానాలు వచ్చిన క్రీడా జట్లు ఆల్ ఇండియా యూనివర్సిటీ పోటీలకు అర్హత సాధిస్తారు పేర్కొన్నారు. ఈ పోటీల్లఓ పాల్గొనే క్రీడాకారులకు ఏయూ హాస్టళ్లలోనూ, జట్టు కోచ్‌లు, మేనేజర్లకు ప్లాటినం జూబ్లీ గెస్ట్ హౌస్‌లోనూ వసతి సమకూర్చుతున్నట్లు డాక్టర్ ఎ.పల్లవి వివరించారు.

# అప్లయిడ్ మేథమేటిక్స్ తరగతులు సందర్శన



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ అప్లయిడ్ మేథమేటిక్స్ విభాగాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాధరెడ్డి సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. మొదటి సెమిస్టర్ పరీక్షలు, తరగతులు నిర్వహణ, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.

స్టాటస్టిక్స్ విభాగంలో నూతనంగా నిర్మిస్తున్న వాష్‌రూంలు విద్యార్థినుల వెయిటింగ్ హాల్‌లు పరిశీలించారు. పనుల ప్రగతిని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. పలు సూచనలు చేసారు.



# విజిటింగ్ ప్రొఫెసర్‌గా శరత్‌బాబు

**బయోటెక్నాలజీ విభాగంలో నియమిస్తూ ఉత్తర్వులు అందజేసిన రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్**



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం విజిటింగ్ ప్రొఫెసర్‌గా డాక్టర్ ఆర్. శరత్‌బాబువేగేశ్న నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్ నియామక ఉత్తర్వులను అందజేశారు. విశ్వవిద్యాలయం విద్యార్థులను విభిన్న రంగాలలో నిష్టాతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. డాక్టర్ శరత్ బాబు బయోరిమిడియేషన్, వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ ఆర్గానిక్ ఫార్మింగ్, ఫెర్మంటేషన్ ఇండస్ట్రియల్ ఎంజైమ్స్, బయోసెన్సార్స్ తదితర రంగాలలో నిష్ణాతులు ఈ సందర్భంగా శరత్ బాబును వీసీ ప్రసాదరెడ్డి అభినందించారు.

# మానసిక వైద్యకేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు

**సమాజంతో అనుసంధానించే విధంగా కార్యక్రమాలు విభాగాధిపతి ఆచార్య ఎస్.హరనాథ్**




ఆంధ్రవిశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగం విద్యార్థులు ప్రభుత్వ మానసిక వైద్యశాలను సందర్శించారు. విభాగ విద్యార్థులను సమాజంతో అనుసంధానించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ వర్క్ విభాగం విద్యార్థులు మానసిక చికిత్స కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారికి అందిస్తున్న చికిత్స విధానాలు, రోగుల పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య ఎస్.హరనాథ్, ఆచార్య పి.అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



### పర్యావరణహితంగా

# మానవులు నడచుకోవాలి

**హెచ్ఆర్‌డిసి కేంద్రంలో రిఫ్రెషర్ కోర్స్ ప్రారంభం రెక్టార్ ఆచార్య కె.సమత**

**ఏయూ న్యూస్, జూన్ :** పర్యావరణహితంగా మానవులు నడచుకోవాలని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రంలో నిర్వహిస్తున్న ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ రిఫ్రెషర్ కోర్సును ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ జీవవైవిధ్య సమతుల్యత దెబ్బతినకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు కఠిన నియమాలను అవలంభించాల్సిన అవసరం ఉందన్నారు. సమతుల్యత దెబ్బతినడం వలన వరదులు, ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్నారు. వాయు కాలుష్యం కారణంగా ప్రతీ సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా 4-7 మిలియన్‌ల ప్రజలు మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోందన్నారు. పర్యావరణ క్షీణత జరుగుతోందని, దీనిని నియంత్రించడంలో ప్రతీ వ్యక్తి భాగం కావాలని సూచించారు. అటవీ విస్తీర్ణం తగ్గిపోవడం పెను సవాలుగా మారుతుందన్నారు. హెచ్ఆర్‌డిసి కేంద్రం సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని గ్రీన్ క్యాంపస్‌గా తీర్చిదిద్దడానికి అధికారులు కృషిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏయూ సోషల్ వర్క్ విభాగాధిపతి ఆచార్య ఎస్.హరనాథ్, పర్యావరణ శాస్త్ర ఆచార్యులు ఏ.జె సాల్మన్ రాజు తదితరులు ప్రసంగించారు.



# గ్రామీణ భారతావనికి ఆర్థిక పరిపుష్టి చేయాలి

**ఐఐఎంబి ఆచార్యులు భాగవతుల సురేష్**



**ఏయూ న్యూస్, జూన్ :** గ్రామీణ భారతావనిని ఆర్థికంగా పరిపుష్టి చేసే దిశగా పనిచేయాలని ఐఐఎం బెంగళూరు ఆచార్యులు భాగవతుల సురేష్ అన్నారు. ఏయూ ఆలుమ్ని సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన రీడిఫైనింగ్ రూరల్-అర్బన్ ఇండియా అంశంపై ప్రసంగించారు. సదస్సులో మాట్లాడుతూ గ్రామీణ ఉత్పత్తులకు ఆదరణ, వినియోగం పెరుగుతున్నా వీటి ఆదాయం నేరుగా ఉత్పత్తిదారులకు చేరడం లేదన్నారు. గ్రామీణులను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం ఎంతో అవసరమన్నారు. ఆర్థిక శక్తిని వారికి చేరువ చేయడం ఎంతో అవసరమన్నారు. ఉత్పత్తిదారులే విక్రేతలుగా మారాల్సిన అవసరం ఉంటుందన్నారు. తద్వారా గ్రామాల నుంచి వలసలు పూర్తిగా నియంత్రించడం సాధ్యపడుతుందన్నారు. టెక్స్‌టైల్, ఫుడ్, హ్యాండీ క్రాఫ్ట్స్, ఆర్గానిక్ ఉత్పత్తులపై గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను వివరించారు. వారి ఉత్పత్తులకు మరింత విలువను జోడించాలన్నారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్.పురుషోత్తం, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422